# దొంగనోట్ల ను గుర్తిచేవికి

**A.P.P.S.C.**
**GROUP - I, II, J.L.**
**జి.ఎస్ – ఫిజిక్స్**

**1.** మట్టి ఇటుకలతో నిర్మించే గోడలకు సిమెంట్‌తో ప్లాస్టరింగ్ చేస్తారెందుకు?
1) గోడ ఉపరితలం అందంగా ఉండేందుకు.
2) ఇటుకలోని కేశనాళాలను మూసేందుకు.
3) ఇటుకలో కేశనాళాలు ఏర్పరిచేందుకు.
4) ఇటుకల మధ్య ఘర్షణను పెంచేందుకు.

**2.** ఆకుపచ్చని కాగితంపై ఎర్రని సిరా చుక్కను వేస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
1) ఎరుపు 2) నలుపు 3) ఆకుపచ్చ 4) నీలం

**3.** ముఖానికి మేకప్ వేయడంవల్ల చర్మం ప్రకాశిస్తుంది. ఎందుకు?
1) చర్మం నున్నగా మారడం వల్ల.
3) కాంతి అధికంగా పరావర్తనం చెందడంవల్ల.
3) కాంతి విక్షేపణం చెందడం వల్ల.
4) 1, 2

**4.** ఘన పదార్థం నేరుగా ఆవిరి రూపంలోకి మారే ప్రక్రియను ఉత్పతనం అంటారు. దీనికి వ్యతిరేక ప్రక్రియ-
1) హోర్‌ఫ్రాస్ట్ 2) ఘనీభవనం
3) బాష్పీభవనం 4) శీతలీకరణం

**5.** సముద్ర పవనాలు (See breezes) ఏర్పడటానికి ముఖ్య కారణం-
1) నీరు, భూమి ఉష్ణోగ్రతల మధ్య వ్యత్యాసం
2) నీరు, భూమి సాంద్రతల మధ్య వ్యత్యాసం
3) నీరు, భూమి విశిష్టోష్ణాల మధ్య వ్యత్యాసం
4) భూమిపై ఏర్పడే అల్పపీడనం

**6.** విద్యుత్‌చాలక బలం దేనికి సమానం?
1) విద్యుత్ కెపాసిటీ 2) విద్యుత్ ప్రవాహం
3) విద్యుత్ పొటెన్షియల్ 4) విద్యుత్ శక్తి

**7.** సాధారణ కాలింగ్ బెల్‌లో ఉపయోగించేది?
1) విద్యుదయస్కాంతం 2) విద్యుత్ మోటార్
3) ఉష్ణయుగ్మం 4) దండయస్కాంతం

**8.** $0^{o}$C వద్ద ఉండే మంచు 273K (కెల్విన్) వద్ద ఉండే నీరుగా మారితే-
1) ఉష్ణం వెలువడుతుంది
2) ఉష్ణోగ్రత పెరుగుతుంది
3) ఉష్ణోగ్రత తగ్గుతుంది
4) ఉష్ణోగ్రత స్థిరంగా ఉంటుంది

**9.** విద్యుత్ సంకేతాన్ని దృశా సంకేతంగా మార్చేది-
1) క్యాథోడ్ రే ఆసిలోస్కోప్ 2) పెరిస్కోప్
3) ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ 4) లేజర్

**10.** రేడియో ఆక్టివ్ మూలకాల నుంచి వెలువడేవి-
1) విద్యుదయస్కాంత వికిరణాలు
2) హీలియం కేంద్రకాలు
3) ఎలక్ట్రాన్లు 4) అన్నీ

**11.** దొంగనోట్లను గుర్తించే పరికరాల్లో ఉపయోగించే కిరణాలు-
1) ఐ.ఆర్ 2) యు.వి.
3) రేడియో 4) X - కిరణాలు

**12.** వస్తువు స్థానభ్రంశం విషయంలో సరైంది-
1) ప్రయాణ దూరానికి సమానం
2) నిర్దిష్ట దిశ ఉండదు
3) శూన్యం కాదు
4) దూరం కంటే తక్కువ లేదా సమానంగా ఉంటుంది

**13.** సైక్లోట్రాన్ విషయంలో కింది వాటిలో సరైంది-
1) ఆవేశిత కణాల త్వరణకారి
2) అధికశక్తి కణాలను శోధిస్తుంది
3) అధిక విద్యుత్ ఆవేశాన్ని నిల్వ చేస్తుంది
4) పైవన్నీ

**14.** నీటిలో మునిగి ఉండే చేప, ఒడ్డున ఉండే వ్యక్తిని చూస్తే అతడు ఏ విధంగా కనిపిస్తాడు?
1) చిన్నగా, మరింత దగ్గరగా
2) చిన్నగా, మరింత దూరంగా
3) పెద్దగా, మరింత దూరంగా
4) పెద్దగా, మరింత దగ్గరగా

**15.** 'న్యూటన్' ప్రమాణంగా ఉన్న భౌతికరాశి ఏది?
1) త్వరణం 2) సాంద్రత
3) భారం 4) పీడనం

**16.** ఏసీ యూనిట్‌ను గది పైకప్పు సమీపంలోనే బిగిస్తారెందుకు.?
1) ఉష్ణవహన ప్రక్రియను వేగవంతం చేసేందుకు
2) ఉష్ణసంవహన ప్రక్రియను వేగవంతం చేసేందుకు
3) ఉష్ణ వికిరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు
4) పైవన్నీ

**17.** తరంగంలో ఏవిధంగా ఉండే రెండు వరుస బిందువుల మధ్య దూరాన్ని తరంగదైర్ఘ్యం (λ) గా నిర్వచిస్తారు?
1) ఒకే ప్రావస్థలో 2) ఒకే పౌనఃపున్యంతో
3) ఒకే తరంగదైర్ఘ్యంతో 4) ఒకే వేగంతో

**18.** అతిశీతల ప్రాంతాల్లో కారు రేడియేటర్లు, నీటి గొట్టాలు పగిలిపోవడానికి కారణం-
1) తక్కువ ఉష్ణోగ్రత వల్ల లోహం సంకోచించడం
2) నీటి అసంగత వ్యాకోచం
3) నీటి అసంగత సంకోచం
4) 1, 2

**19.** సాధారణ ఉష్ణోగ్రత వద్ద విద్యుత్‌ను ప్రసరింపజేసేవి-
1) అతి వాహకాలు 2) అర్ధ వాహకాలు
3) విద్యుత్ బంధకాలు 4) ఏదీకాదు

**20.** కింది వాటిలో సరైన జత-
1) బల్బులోని ఫిలమెంట్- అధిక నిరోధం, అధిక ద్రవీభవన స్థానం
2) విద్యుత్ ఫ్యూజు- అధిక నిరోధం, అల్ప ద్రవీభవన స్థానం
3) మైకా - అధిక నిరోధం, అధిక ఉష్ణవాహకత
4) పైవన్నీ

**21.** సంప్రదాయ విద్యుత్ ప్రవాహ దిశ-
ఎ. ఎలక్ట్రాన్ల చలన దిశ
బి. రంధ్రాల చలన దిశకు వ్యతిరేకం
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**22.** X - కిరణాలు వేటివల్ల జనిస్తాయి?
1) ఎలక్ట్రాన్ల ప్రవాహం 2) న్యూట్రాన్ల ప్రవాహం
3) ప్రోటాన్ల ప్రవాహం 4) ఫోటాన్ల ప్రవాహం

**23.** పదార్థ ద్రవ్యానికి తరంగ స్వభావం ఉంటుందని ప్రతిపాదించింది ఎవరు?
1) హైసన్‌బర్గ్ 2) గౌడ్‌స్మిత్, ఉలెన్‌బెక్
3) డీబ్రోయ్ 4) మ్యాక్స్‌వెల్

**24.** న్యూక్లియర్ రియాక్టర్‌లో జరిగే చర్య-
1) అనియంత్రిత కేంద్రక సంలీనం
2) నియంత్రిత కేంద్రక విచ్ఛిత్తి
3) అనియంత్రిత కేంద్రక విచ్ఛిత్తి
4) నియంత్రిత కేంద్రక సంలీనం

**25.** ఆకాశం నీలం రంగులో ఉండటానికి కారణం-
1) సౌరకాంతిలోని నీలం రంగు అధికంగా విక్షేపణం చెందడం
2) సౌరకాంతిలోని నీలం రంగు అధికంగా పరిక్షేపణం చెందడం
3) సౌరకాంతిలోని మిగతా రంగులను మేఘాలు శోషించడం
4) మేఘాల్లోని నీరు నీలి రంగులో ఉండటం

**26.** ఎద్దు, గేదెతో ఒక రైతు, మిట్ట మధ్యాహ్నం బండి నడుపుతూ పొలానికి వెళుతుంటే, గేదె దారి పక్కన ఉండే నీటి గుంటవైపు బండిని లాగడానికి కారణం-
1) ఎద్దు కంటే గేదెకు దాహం ఎక్కువ
2) గేదెకుండే నల్లటి చర్మం ఉత్తమ ఉష్ణశోషణకారి
3) గేదెకు కష్టపడటం ఇష్టంలేక
4) పైవన్నీ

**27.** భూస్థావర ఉపగ్రహం అంతరిక్షంలో ఏ విధంగా ఉంటుంది?
1) స్థిరంగా ఉంటుంది 2) స్థిరవేగంతో చలిస్తుంది
3) చరవేగంతో చలిస్తుంది 4) ఏదీకాదు

**28.** ధ్వని దేనిలో ప్రయాణించదు?
1) శూన్యం 2) నీరు
3) గాలి 4) ఇనుము

appscgroup.blogspot.com

**29.** కింది వాటిలో సరిగా జతపరచనిది ఏది?
1) మానోమీటర్ - బంధిత వాయు పీడనం
2) కార్బ్యురేటర్ - అంతర్‌దహన యంత్రం
3) కార్డియోగ్రాఫ్ - గుండె కదలికలు
4) సిస్మోమీటర్ - తల వక్రత

**30.** సంప్రదాయ కెమేరాలోని ఏభాగం కంటిలోని రెటీనాను పోలి ఉంటుంది?
1) ఫిల్మ్ 2) కటకం 3) షటర్ 4) ఫ్లాష్

**31.** విద్యుత్ బల్బులోని ఫిలమెంట్‌ను దేనితో తయారు చేస్తారు?

## ణాలు ఏవి?

1) రాగి 2) అల్యూమినియం
3) సీసం 4) టంగ్‌స్టన్

**32.** వృత్తాకార మార్గంలో తిరిగే వస్తువు వేగ దిశ ఏ విధంగా ఉంటుంది?
1) వ్యాసార్ధపరంగా కేంద్రం వైపు
2) స్పర్శరేఖా దిశలో
3) వ్యాసార్ధపరంగా కేంద్రం నుంచి దూరంగా
4) 'జ్యా' దిశలో

**33.** మిథ్యా ప్రతిబింబాన్ని ఏర్పరచేది-
1) సమతల దర్పణం 2) పుటాకార దర్పణం
3) కుంభాకార దర్పణం 4) అన్నీ

**34.** 20వ శతాబ్దం అతి గొప్ప ఆవిష్కరణల్లో ఒకటైన, ఎలక్ట్రానిక్ పరికరం 'ట్రాన్సిస్టర్'ను కనుక్కున్నది ఎవరు?
1) షాక్లీ 2) బ్రట్టేయిన్
3) బార్డీన్ 4) అందరూ

**35.** స్వేచ్ఛగా కిందికి పడే వస్తువు మొదటి సెకన్‌లో ప్రయాణించే దూరం సుమారుగా- (మీటర్లలో)
1) 10 2) 5 3) 32 4) 1

**36.** విద్యుత్ వలయం నుంచి విద్యుత్తును తీసుకోకుండా ఓల్టేజీని మాత్రమే కొలిచే పరికరం-
1) వాట్‌మీటర్ 2) గాల్వనామీటర్
3) పొటెన్షియోమీటర్ 4) అమ్మీటర్

**37.** ఫోటాన్ శక్తి దేనిపై ఆధారపడుతుంది?
1) వేగం 2) పౌనఃపున్యం
3) కంపన పరిమితి 4) అన్నీ

**38.** డీసీ జెనరేటర్లలో ఏసీ విద్యుత్తును డీసీ విద్యుత్తుగా మార్చేది-
1) స్లిప్ రింగ్స్, బ్రష్‌లు 2) కమ్యూటేటర్, బ్రష్‌లు
3) ఆర్మేచర్ 4) అయస్కాంత ధ్రువాలు

**39.** కేంద్రకం నుంచి బీటా కణం వెలువడే ప్రక్రియలో న్యూట్రాన్ ఏ కణాలను ఏర్పరుస్తూ, విఘటనం (disintegration) చెందుతుంది?
1) పాజిట్రాన్, ఎలక్ట్రాన్
2) న్యూట్రినో, యాంటీ న్యూట్రినో
3) ప్రోటాన్, ఎలక్ట్రాన్
4) ప్రోటాన్, యాంటీ న్యూట్రినో

**40.** విద్యుదావేశిత కణాలు, విద్యుత్ బంధక (డై ఎలక్ట్రిక్) యానకంలో, కాంతి వేగం కంటే అధిక వేగంతో ప్రయాణిస్తే, అవి వెలవరించే వికిరణాలు-
1) సెరెన్‌కోవ్ వికిరణాలు 2) షాక్‌వేవ్స్
3) బ్రెమ్‌స్ట్రాలన్ (bremstrahlung) 4) ఏదీకాదు

**41.** ధ్వని తరంగ తీవ్రత దేనిపై ఆధారపడుతుంది?
1) పౌనఃపున్యం 2) తరంగదైర్ఘ్యం
3) కంపన పరిమితి 4) వేగం

**42.** భూమిపై 60 కేజీల ద్రవ్యరాశి ఉన్న వస్తువును చంద్రుడిపైకి తీసుకెళితే, దాని ద్రవ్యరాశి ఎంత ఉంటుంది?
1) 60 కేజీలు 2) 6 కేజీలు
3) 10 కేజీలు 4) 60 × 9.8 న్యూటన్‌లు

**43.** డీసీ వలయంలోని నిరోధాన్ని పోలి ఉండే ఏసీ వలయానికి సంబంధించిన అంశం-
1) ఇండక్టెన్స్ 2) కెపాసిటెన్స్
3) ఇంపిడెన్స్ 4) రియాక్టెన్స్

**44.** మైక్రో ఓవెన్లో, మైక్రో తరంగాలను ఉత్పత్తి చేసేది-
1) సైక్లోట్రాన్ 2) మాగ్నెట్రాన్
3) బీటాట్రాన్ 4) సింక్రో సైక్లోట్రాన్

**45.** X - కిరణాలకు సంబంధించి కింది వాటిలో సరైంది-
1) సిరలు, ధమనులు, గుండె గదుల అంతర్భాగాల పనితీరును చూసే ఏంజియోగ్రఫీలో ఉపయోగిస్తారు.
2) స్ఫటిక అంతర్‌నిర్మాణాలను తెలిపే క్రిస్టలోగ్రఫీలో ఉపయోగిస్తారు
3) కంప్యూటెడ్ టోమోగ్రఫీలో ఉపయోగిస్తారు
4) పైవన్నీ

**సమాధానాలు:** 1)2 2)2 3)4 4)1 5)3 6)3 7)1 8)4 9)1 10)4 11)2 12)4 13)1 14)2 15)3 16)2 17)1 18)4 19)2 20)4 21)4 22)1 23)3 24)2 25)1 26)2 27)2 28)1 29)4 30)1 31)4 32)2 33)3 34)4 35)2 36)3 37)2 38)1 39)4 40)1 41)3 42)1 43)3 44)2 45)4.

appscgroup.blogspot.com